**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : **విజయవాడ,**

**తేది : 23 ఆగష్టు, 2026.**

## నిరుద్యోగులకు నిరాశ మిగిల్చిన జాబ్ క్యాలెండర్ -సిపిఐ(యం)

రాష్ట్రప్రభుత్వం 2026 జాబ్ క్యాలెండర్ లో భాగంగా కేవలం 10060 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వడం లక్షలాదిమంది నిరుద్యోగులకు తీవ్ర నిరాశను కలిగించింది. రాష్ట్రంలో ఖాళీగా వున్న ప్రభుత్వ ఉద్యోగాలన్నింటిని భర్తీ చేయాలని, గిరిజన నిరుద్యోగులకు స్పెషల్ డిఎస్సి ప్రకటించాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

పోలీసు శాఖలోనే 20 వేల ఖాళీ పోస్టులున్నట్లుగా స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. కనీసం 10 వేలు పోస్టులనైనా భర్తీ చేయాలని నిరుద్యోగులు గత కొంతకాలంగా ఆందోళన చేస్తున్నారు. ఇతర ప్రభుత్వ శాఖలలో ప్రభుత్వం ప్రకటించిన దానికంటే 4 రెట్లు ఖాళీలు వున్నాయి. మెగా డిఎస్సి ప్రకటిస్తారని ఎదురుచూసిన నిరుద్యోగులకు గత సంవత్సరం కేవలం 16వేల పోస్టులకు మాత్రమే పరీక్ష నిర్వహించారు. ఇంకా విద్యాశాఖలోనే మరో 20 వేల పోస్టులు ఖాళీగా వున్నాయి. స్కూళ్లు మూసేసి లేదా తగ్గించి ఉద్యోగాలకు కోత పెట్టారు. గిరిజన నిరుద్యోగులకు స్పెషల్ డిఎస్సి ప్రకటించాలని గత కొంతకాలంగా ఆందోళన చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదు. దానికి మూలమైన జీ.ఓ నెం 3 ని తక్షణం పునరుద్ధరించాలి. నిరుద్యోగుల ఆశలపై నీళ్ళు చల్లి కేవలం 10వేల ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్ ప్రకటించి గొప్పలు చెప్పుకోవటం ఈ ప్రభుత్వానికే చెల్లింది. నిరుద్యోగుల వయోపరిమితిని కూడా సడలించి ఎక్కువమందికి అవకాశం కల్పించాలని కోరుచున్నాము.

కాబట్టి ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎంతో ఎదురుచూస్తున్న నిరుద్యోగుల ఆందోళనను దృష్టిలో వుంచుకొని ఖాళీగానున్న ప్రభుత్వ ఉద్యోగాలన్నింటిని భర్తీ చేయాలని రాష్ట్రప్రభుత్వానికి సిపిఐ(యం) రాష్ట్రకమిటీ విజ్ఞప్తి చేస్తున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి